# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

మంగళవారం 14 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 14, 2023

NAGARKURNOOL

పేజీలు : 12
PAGES


## ఓటుతో గెలవాలే.. దాడులతో కాదు

- వంశీకృష్ణనే నేరుగా నాపై దాడి చేసిండు
- నా ప్రాణం పోయినా కాంగ్రెస్ దాడులకు భయపడను
- ఊపిరున్నంత వరకు ప్రజల కోసమే జీవిస్తా..
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- దాడిని వ్యతిరేకిస్తూ నిరసనలు

9



అమ్రాబాద్ ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



అమ్మాపూర్ సమీపంలోని కురుమూర్తిస్వామి ఆలయ ముఖద్వారం

## తిరుమలేశుడి సేవకు వేళాయే..

- నేటి నుంచి కురుమూర్తి బ్రహ్మోత్సవాలు
- విద్యుద్దీప కాంతుల్లో ఆలయం ముస్తాబు
- లక్షలాదిగా తరలిరానున్న భక్తాదులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన పాలకవర్గం
- ఉమ్మడి జిల్లాలోనే తొలి, పెద్ద జాతర

వివరాలు 8లో..

అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు తిరుమలేశుడి సేవకు వేళైంది. రాష్ట్రంలోనే పేరొందిన కురుమూర్తి బ్రహ్మోత్సవాలు మంగళ వారం నుంచి ప్రారం భం కానున్నాయి. 29వ తేదీ వరకు ఉత్సవాలు జరగనున్నాయి. 18న స్వామి అలంకారోత్సవం, 19న ఉద్దాలోత్సవం ప్రధాన ఘట్టాలు కాగా.. మరో నెలరోజుల పాటు జాతర కొనసాగనున్నది. ఉమ్మడి జిల్లాలోనే తొలి, పెద్ద తిరుణాళ్లకు భక్తులు లక్షలాదిగా తరలిరానుండగా.. ఆలయ కమిటీ, అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే ఎమ్మెల్యే ఆల, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. నలుమూలల నుంచి బస్సులు రాకపోకలు సాగించనున్నాయి.

- మూసాపేట(చిన్నచింతకుంట), నవంబర్ 13

**పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి** సంవత్సరంలో జిల్లాకు కృష్ణాజలాలను అందిస్తామని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్ రెడ్డికి మద్దతుగా మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డితో కలిసి ఆయన కులకచర్లలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ 55 ఏండ్ల అధికారంలో కాంగ్రెస్ తెలంగాణకు చేసింది శూన్యమన్నారు. ప్రస్తుతం ఆరు గ్యారెంటీలంటూ ప్రజలను మభ్య పెడుతున్నదన్నారు. కాంగ్రెస్‌లో అందరూ సీఎంలేనని, ఎప్పుడూ కుర్చీకోసం కుమ్ములాటలే తప్పా ఆ పార్టీతో ప్రజలకు ఒరిగేదేమీ ఉండదన్నారు. రేవంత్‌ను ఇప్పడంతా రేటెంత రెడ్డి అంటున్నారని ఎద్దేవా చేశారు. మొన్న ఓటుకు నోటు, నిన్న సీటుకు రేటు.. రేపు అధికారమిస్తే ప్లాట్లుగా చేసి రాష్ట్రాన్ని అమ్మేయ్యడన్న గ్యారెంటీ ఏమున్నదని ప్రశ్నించారు. అందువల్ల ప్రజలు ఆలోచించి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్‌ను గెలిపించిన పాపానికి అక్కడి రైతులు చెంపలేసుకుంటున్నారన్నారు. మూడోసారి అధికారంలోకి రాగానే మరో నాలుగు కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ముదిరాజ్‌లు త్వరలో శుభవార్త వింటారన్నారు. మహేశ్‌రెడ్డిని మరోసారి గెలిపించుకొని ప్రగతికి పట్టం కట్టాలని కోరారు.

-పరిగి, నవంబర్ 13

రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి



# సంవత్సరంలో కృష్ణా జలాలు

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో
మొదట పరిగి నియోజకవర్గానికే సాగునీరు

వివరాలు 12లో..

- 55 ఏండ్ల అధికారంలో తెలంగాణకు కాంగ్రెస్ చేసింది శూన్యం
- అధికారంలోకి రాగానే మరో 4 కొత్త పథకాలు
- ఎమ్మెల్యేగా మహేశ్‌రెడ్డిని మరోసారి గెలిపించాలి
- కులకచర్ల రోడ్‌షోలో ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్



కులకచర్ల రోడ్‌షోకు హాజరైన ప్రజానీకం



నాగర్‌కర్నూల్‌లో సీఎం కేసీఆర్ సభాస్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

## కందనూలును సుందరంగా తీర్చిదిద్దా..

- మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- 19న నాగర్‌కర్నూల్‌కు సీఎం కేసీఆర్ రాక
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

9

## అభివృద్ధిని చూసి ఆదరించండి

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాం
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- కొల్లాపూర్ పట్టణంలో ఇంటింటి ప్రచారం

9



కొల్లాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



ఆమనగల్లులో ప్రచారం నిర్వహిస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి

- అభివృద్ధి నిరోధకులు బీజేపీ నాయకులు
- కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- ఆమనగల్లులో జోరుగా ఇంటింటి ప్రచారం

9